

# మనం

## హైదరాబాద్

రంగారెడ్డి | మేడ్చల్

ఆదివారం | 14 | సెప్టెంబర్ | 2025 పేజీలు: 8


## ఈగల్ దూకుడు

కంటోన్మెంట్, మనం న్యూస్: మూతపడిన పాఠశాలపై ఈగల్ టీం అధికారులు దాడులు నిర్వహించి అల్ప్రాజోలం తయారు చేసే యంత్రాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ నియంత్రించే క్రమంలో ఈగల్ టీం అధికారులు దూకుడు పెంచి ఎక్కడ మత్తుకు సంబంధించిన వ్యవహారాలు జరుగుతున్నా.. గుర్తించి నిరోధించేందుకు చర్యలు చేపడుతున్నారు. బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూసివేసిన మేధా పాఠశాలలో అల్ప్రాజోలం తయారు చేసే యంత్రాలు ఉన్నట్లు గుర్తించి దాడులు నిర్వహించారు. ఈ క్రమంలోనే నిందితులను ఈగల్ టీం అధికారుల బృందం విచారిస్తోంది.


EAGLE FORCE
TELANGANA
ELITE ACTION GROUP
FOR DRUG LAW ENFORCEMENT

# నేతల హల్‌చల్

- పోలీసులపై తీవ్రమైన ఒత్తిళ్లు
- ఇటీవల ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే బెదిరింపు?
- తాజాగా ఎంఐఎం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నేతల హంగామా

భాగ్యనగరం బ్యూరో, మనం న్యూస్: శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని.. ఎటువంటి పక్షపాత ధోరణిని అవలంభించరాదని సహజంగానే ప్రజలు కోరుకుంటారు. కానీ రాజకీయ నాయకులు తమ పలుకుబడి, పదవిని అడ్డుపెట్టుకుని రూ.వేల కోట్ల విలువైన భూములు, నిర్మాణాల విషయంలో పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చి రూ.కోట్ల ఆస్తులను ఏకపక్షం చేయించుకుంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో

-మిగతా 2లో







2

# బహుజన బతుకమ్మ

- నేడు బతుకమ్మ పాట ఆవిష్కరణ
- ప్రకృతి రక్షణే ప్రజల రక్షణ నినాదం
- ప్రసాద్ ల్యాబ్స్ వేదికగా కార్యక్రమం

# మరో మారు...

- రెండు రోజుల పాటు వర్షాలు
- గంటకు 30 నుంచి 40 కిమీ వేగంతో గాలులు
- ఎల్లో అలర్ట్ ప్రకటించిన వాతావరణశాఖ

సిటీబ్యూరో, మనం న్యూస్: మరోమారు వర్షాలు విజృంభిస్తున్నాయి. గడచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందిపడుతుండగా.. మరో రెండు రోజుల పాటు

-మిగతా 2లో



# 12 ఎకరాలు స్వాధీనం

ప్రభుత్వ భూమిగా బోర్డులు ఏర్పాటు



8




# బహుజన బతుకమ్మ

**-నేడు బతుకమ్మ పాట ఆవిష్కరణ**

**-ప్రకృతి రక్షణే ప్రజల రక్షణ నినాదం**

**-ప్రసాద్ ల్యాబ్స్ వేదికగా కార్యక్రమం**

సిటీబ్యూరో, మనం న్యూస్: బహుజన బతుకమ్మ కేవలం ఉత్సవం మాత్రమే కాదు.. ఉద్యమం అంటూ.. ప్రారంభమైన ఈ కార్యక్రమానికి 15 ఏళ్లు నిండుతున్నాయి. తెలంగాణ ప్రాంత మెట్ట పంటలు అందివచ్చె కాలానికి పంటల పండుగలా వస్తున్న బతుకమ్మను తెలంగాణ ప్రజలు వందల ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఈ సాంస్కృతిక ఉత్సవం మహత్తర తెలంగాణ సాయుధ పోరాట కాలంలో, రైతాంగ పోరాటాలలోనూ.. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటల్లో పోరాట సాధనంగా మారింది. ఈ విధంగా బాటలో బతుకమ్మ అంటూ పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో బహుజన బతుకమ్మ, కుల, మత తేడాలు లేకుండా.. వనరుల విధ్వంసం జరగకుండా.. ప్రత్యేకించి స్త్రీల సమాన హక్కుల ప్రస్తావనతో సెక్యులర్ పండుగగా జరగాలని బహుజన బతుకమ్మ కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతి ఏటా వివిధ సమస్యలను అంశాలుగా ఎంచుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుండగా.. ఈ దఫా ప్రకృతి రక్షనే ప్రజల రక్షణ... లక్ష్యంగా సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 3 వరకు ప్రజల ముందుకు వస్తోంది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 14, 2025న బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే బహుజన బతుకమ్మ పాట ఆవిష్కరణ కార్యక్రమానికి నిర్వాహకులు అందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి జస్టిస్ రాధారాణి.. కార్యక్రమానికి అధ్యక్షత విమలక్క.. సభాపరిచయకురాలు ప్రొఫెసర్ కే.లక్ష్మి.. సీడీని ఆవ్కిరణ చేసేది సామ అనసూయ.. పాట స్విచ ఆన్ చేసేవారు వెంకటలక్ష్మి.. ఆహ్వానం పలికేవారు రమేష్ పోతుల.. కార్యక్రమానికి డా.అనిత కుమారి కృతజ్ఞతలు తెలుపుతారు. బహుజన బతుకమ్మ భాగ్యస్వామ్య సంస్థలు, ప్రజా కవులు, ప్రజా సాంస్కృతిక కార్యకర్తలు, సినీ రంగ ప్రముఖులు, హక్కుల కార్యకర్తలు, మహిళ సంఘు నేతల అమూల్య సందేశాలు, అరుణోదయ వారిచే పాటలుంటాయని బహుజన బతుకమ్మ నిర్వాహణ కమిటీ తెలిపింది.

# నేతల హల్‌చల్




మొదటి పేజీ తరువాయి

పాటు శివార్లలో ఇటువంటి వ్యవహారాలు గడచిన రెండు దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. దివంగత సీఎం వైఎస్ఆర్ హయాంలో నాంపల్లి నుంచి పోటీ చేసిన ఓ కాంగ్రెస్ అభ్యర్థి భూ వ్యవహారంలో నేరుగా తలకు గన్‌పెట్టి భూములను బదలాయించుకోవడం అప్పట్లో ప్రకంపణలు సృష్టించిన విషయం విధితమే. ఈ వ్యవహారంలో అప్పటి సీఎం వైఎస్ఆర్‌ను కలిసినా ఫలితం లేదంటే... పరిస్థితులు ఎలా మార్చేశారో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఓఆర్ఆర్ లోపల భూములు ఎకరం రూ.100 కోట్లు పలుకుతుండటంతో ఇంకేముంది కొందరు ఎంపీలు, ఎమ్యెలేలు, ఎమ్మెల్సీలు, బడా వ్యాపారులు లబ్దిపొందారు.. ఇంకా పొందుతూనే ఉన్నారు. బాధితులు చేసేది లేక మౌనంగా ఉండిపోతున్నారు. ఈ క్రమంలోనే శనివారం హైదర్‌గూడలోని ప్రభుత్వ స్థలంలో నిర్మితమైన ఫంక్షన్‌హాల్‌ను స్వాధీనం చేసుకునేందుకు సంబంధిత అధికారులు వచ్చిన సందర్భంలో ఎంఐఎంకు చెందిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో పాటు నేతలు ఎంతగా హంగామా చేసి అడ్డుకునే ప్రయత్నం చేయడం చూస్తుంటే.. ఎంఐఎం ఏం చెబితే అది జరిగిపోతుందనే విమర్శలకు ఆస్కారం ఏర్పడింది.

ఇటీవల మహబూబ్‌నగర్‌కు చెందిన ఓ ఎమ్మెల్యే ఓ పోలీస్ కమిషనర్‌ను కలిసి విలువైన భూ వివాదంలో తమకు అనుకూలంగా వ్యవహరించాలని కోరడం.. ఆయన దానికి ససేమిరా అనడం... దీంతో తన మాటకు విలువ లేదా? అనుకుంటూ కొందరు ఎమ్మెల్యేలతో జతకట్టిన ఆయన ఏకంగా ప్రభుత్వ పెద్దపైనే తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చి కమిషనర్‌ను మార్చాలని కోరినట్లు సమాచారం. గత బీఆర్ఎస్ హయాంలో ఇటువంటి భూ వ్యవహారాల్లో ఏకంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ప్రజాప్రతినిధుల ఆగడాలు.. హంగామాలు తెలిసిందే. మరీ ముఖ్యంగా ధరణి ద్వారా 25 లక్షల ఎకరాలను ప్రైవేట్ భూములుగా మార్చారనే ప్రచారం జరుగుతున్న తరుణంలో ఎన్ని రూ.లక్షల కోట్లు చేతులు మారాయి? ఈ భూములు భూమి పుత్రులకు చెందినవి కావా? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఈ క్రమంలోనే శనివారం హైదర్‌గూడలో ఎంఐఎంకు చెందిన నేత, వివాదాస్పదుడు, ఇటీవల బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతను అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తి హైదర్‌గూడలో ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఎంఏ గార్డెన్ ఫంక్షన్ హాల్ నిర్మించి అద్దెకు ఇస్తున్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో కోర్టు సైతం సంబంధిత స్థలం ప్రభుత్వానిదిగా తీర్పు ఇవ్వడం జరిగింది. దీంతో రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో ఫంక్షన్‌హాల్‌ను స్వాధీనం చేసుకునేందుకు వచ్చిన సందర్భంలో ఎంఐఎంకు చెందిన ఓ ఎమ్మెల్యే, ఓ ఎమ్మెల్సీతో పాటు వివాదాస్పద ఎంఐఎం నేత, ఇతర కార్యకర్తలు అధికారులకు అడ్డుతగిలి హల్‌చల్ చేయడం జరిగింది. ఇంత జరుగుతున్నా పోలీసులు ఏమీ చేయలేకపోవడం పట్ల స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎంఐఎం నేతల హంగామాతో ఉద్రిక్తత నెలకొనడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. వెలుగులోకి వచ్చిన కొన్ని ఘటనలతో ప్రజలు ఇంత ఆందోళన చెందుతుంటే.. తెరవెనుక రాజకీయ ఒత్తిళ్లతో సెటిల్‌మెంట్ చేసుకుంటున్న వ్యవహారాలు వెలుగులోకి వస్తే ప్రజలు రాజకీయ వ్యవస్థతో పాటు పోలీసు వ్యవస్థపై కూడా నమ్మకం కోల్పోయే పరిస్థితులు నెలకొంటాయి.

# మరో మారు...



మొదటి పేజీ తరువాయి

వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడటంతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తూ.. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో శనివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ క్రమంలోనే ఆదివారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ క్రమంలోనే దిగువ ప్రాంతాలకు నీటిని వదులుతున్నారు. దీంతో మూసీకి పెరిగిన వరదతో మూసీ పరీవాహక ప్రాంతాల్లోకి వరద నీరు చేరుతోంది. ఇందులో భాగంగానే మూసారంబాద్ బ్రిడ్జి సైతం మూసివేయడం జరిగింది. వర్షాలతో జంట జలాశయాలు నిండు కుండలా మారడంతో మూసీలోకి నీటిని వదులుతున్నామని జలమండలి అధికారులు తెలిపారు. వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తుండటంతో మూసీ లోతట్టు ప్రాంతాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రిస్తున్నారు. ఇటీవల మూసారాంబాగ్ వద్ద ఓ వ్యక్తి గల్లంతయిన నేపథ్యంలో పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

# చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు అరెస్టు, రిమాండ్

**చెడు వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలు**

**యూట్యూబ్ లో చూసి దొంగతనాలు**



ఘట్కేసర్ మనం న్యూస్ సెప్టెంబర్ 13: ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు చైన్ స్నాచర్స్ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఘట్కేసర్ బాలస్వామి తెలిపారు. ఘట్కేసర్ సీఐ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 9న ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి అంకుషాపూర్ చెందిన అర్ద కాంతమ్మ వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తుండగా గుర్తు తెలియని దుండగుడు ఆమె మెడలో నుంచి నాలుగు తులాల పుస్తెలతాడు అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి ఆధ్వర్యంలో ఘట్కేసర్ సిఐ ఎం బాలస్వామి, డి ఐ శ్రీనివాస్ క్రైమ్ టీం బృందాలుగా ఏర్పడి 48 గంటలోనే దొంగలను పట్టుకున్నామని తెలిపారు. 12 న ఘనపూర్ సమీపంలో మళ్లీ దొంగతనానికి వచ్చిన నిందితులను సర్వీస్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

**నిందితుల వివరాలు**

జనగామ జిల్లా , లింగాలఘణపురంకు చెందిన కేవిడి గణేష్ (22), అన్నోజిగూడలో ఉంటూ దివ్య నగర్ లోని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 4 ఇయర్ చదువుతున్నాడు. పార్ట్ టైం లో రాపిడో వాహనం నడుపుతాడు. జనగామ జిల్లా, లింగాలఘణపుర్ మండలం, నేరుట్ల గ్రామానికి చెందిన రాగుల లక్ష్మణ్ (22) కూలి పని చేసుకుంటాడు. వీరిద్దరూ చిన్నప్పటినుంచి స్నేహితులు. లోన్ ఆప్ లకు బెట్టింగులకు, చెడు వ్యసనాలకు అలవాటు పడి ఈజీ మనీ కోసం దొంగతనాలను ఎంచుకున్నారు. చైన్ స్నాచింగ్ ఎలా చేయాలో యూట్యూబ్ లో వీడియోలు చూసి దొంగతనానికి పాల్పడ్డారు. అందులో భాగంగానే ఈనెల తొమ్మిదిన అంశాపూర్ లో కాంతమ్మ మెడలో నుంచి పుస్తెలతాడు లాక్కెళ్ళారు. పుస్తెలతాడును జనగామలోని ముత్తూట్ ఫైనాన్స్ లో తనకా పెట్టి రెండు లక్షల, 25 రూపాయలను తీసుకున్నారు. ఇద్దరు డబ్బులు పంచుకోగా. గణేష్ ఐఫోన్ కొనుగోలు చేసాడు. దొంగతనానికి వాడిన బైక్, ఐఫోన్, ముతూట్ కార్పొరేషన్ రిసిప్ట్ లను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించామని తెలిపారు....



## మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించిన - హ్యూమన్ రైట్స్ కమిషన్ నరాల వెంకటేష్



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 13 మనం న్యూస్: రంగారెడ్డి జిల్లా మంచాల మండలం నోముల గ్రామం లోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను హ్యూమన్ రైట్స్ కమిషన్ నరాల వెంకటేష్, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ సమక్షంలో హాస్టల్ ని సందర్శించి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఇక్కడ ఉన్నటువంటి పిల్లలకి రక్షణ లేకుండా చుట్టూ ప్రహరీ గోడ, కనీసం డోర్లు కూడా లేకుండా వారి సామాన్లకు జాగ్రత్త లేకుండా ఉందని. మరుగుదొడ్లులో వాటర్ ట్యాప్ లలో వాటర్ కూడా లేక పిల్లలు చాలా ఇబ్బందికి గురవుతున్నారన్నారు. హాస్టల్ బిల్డింగ్ పాతబడి తరగతి గదులలో శుభ్రంగా లేకుండా వంట గదులు అంతంత మాత్రమే ఉందని తెలుసుకున్నారు. ఈ సమస్యలపై ప్రిన్సిపాల్ ని అడగగా ఎనిమిది నెలల నుండి రెంటు కూడా చేయలేని పరిస్థితుల్లో ఉంది కాబట్టి మేము చేసే ప్రయత్నం చాలావరకు మా సొంత ఖర్చుతో చేస్తున్నామని వివరించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులను దృష్టికి తీసుకెళ్తానని హ్యూమన్ రైట్స్ కమిషన్ నరాల వెంకటేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ నరసింహ, టీచర్స్ ప్రవీణ్, భరత్, అనిత, సంగీత తదితరులు పాల్గొన్నారు...



## దైవ సన్నిధిలో పచ్చదనానికి పెద్దపీట

**భక్తులకు ప్రసాదంగా మొక్కలను పంపిణీ చేసిన కార్పొరేటర్**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్: భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. దైవభక్తికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా హైదర్ నగర్ డివిజన్లోని సెవెన్ హిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వేదికైంది. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన 'స్వచ్ఛ వాయు దివస్', 'వన మహోత్సవం' కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ముందుగా ఆలయంలో జరిగిన సుదర్శన హోమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని, ఆలయానికి విచ్చేసిన భక్తులకు దైవ ప్రసాదంగా తులసి, మారేడు, మునగ, మందారం వంటి పలు రకాల మొక్కలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైవ సన్నిధిలో మొక్కను ప్రసాదంగా స్వీకరించి, దానిని ఇంటి వద్ద నాటి సంరక్షించడం ద్వారా దైవానుగ్రహంతో పాటు పర్యావరణానికి మేలు చేసినవారమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ హార్టికల్చర్ విభాగం అధికారి దాసు, ఆలయ సిబ్బంది, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అవినీతిని నిలదీస్తే దాడి! మణికొండలో మాజీ కౌన్సిలర్ వీరంగం

**రసాభాసగా కాలనీ సర్వసభ్య సమావేశం**




మణికొండ ,సెప్టెంబర్ 13(మనం న్యూస్ ): ప్రశాంతతకు మారుపేరైన మణికొండలో ఓ కాలనీ సర్వసభ్య సమావేశం రణరంగాన్ని తలపించింది. అక్రమాలు, అవినీతిని ప్రశ్నించినందుకు ఓ మాజీ కౌన్సిలర్ పట్టపగలే వీరంగం సృష్టించారు. సభ్యుల ముందే ఓ కాలనీ వాసిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడి పిడిగుద్దుల వర్షం కురిపించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.



వివరాల్లోకి వెళితే.. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. అసోసియేషన్ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఒక్క సమావేశం నిర్వహించలేదని, సుమారు రూ. 2 కోట్లు వసూలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని అధ్యక్షుడు ఉపేంద్ర రెడ్డి మరియు ఇతర సభ్యులను కొందరు కాలనీవాసులు నిలదీశారు. దీంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

ఈ క్రమంలో మాజీ కౌన్సిలర్ పద్మ రావు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. వేదికపై నుంచి దూకి, అవినీతిపై గళమెత్తిన రాజ్ కుమార్ అనే వ్యక్తిపై బూతులు తిడుతూ దాడికి తెగబడ్డారు. తన చేతికి ఉన్న కడియంతో రాజ్ కుమార్ తలపై బలంగా కొట్టడంతో అతనికి తీవ్ర రక్తస్రావమైంది. అడ్డువచ్చిన వారిని సైతం తోసివేస్తూ పద్మ రావు, అతని అనుచరులు సుమారు పది మంది పిడిగుద్దులు కురిపించారు. మరికొందరు కర్రలతో వచ్చి భయానక వాతావరణం సృష్టించారని బాధితులు ఆరోపిస్తున్నారు.

అసోసియేషన్ పేరుతో కొందరు పెద్దలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ దాడి ఘటనతో అసోసియేషన్ రెండుగా చీలిపోయింది. తమకు న్యాయం చేయాలని, అసోసియేషన్ అక్రమాలపై విచారణ జరిపి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనతో కాలనీలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.



## అల్లాపూర్ అభివృద్ధికి కార్పొరేటర్ బస్తీబాట

**భూగర్భ డ్రైనేజీ పనులపై అధికారులతో పరిశీలన**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్: డివిజన్లోని ప్రతి బస్తీలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శనివారం ఆమె జలమండలి అధికారులతో కలిసి పలు బస్తీలలో పర్యటించారు.గాయత్రి నగర్, జేకే పాయింట్, కడిచూర్ గల్లీ, తులసి నగర్ ప్రాంతాలలో జలమండలి సెక్షన్ మేనేజర్ అన్వేత్తో కలిసి పాదయాత్ర చేశారు. పలు చోట్ల భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అవసరాన్ని గుర్తించి, కొత్త లైన్ల ఏర్పాటుకు అంచనాలు (ఎస్టిమేషన్) సిద్ధం చేయాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె స్థానికులతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఇప్పటికే డివిజన్లో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. మిగిలిపోయిన పనులను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, నిధులు మంజూరు చేయించి త్వరితగతిన పూర్తి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు సయ్యద్ నజీర్, కృష్ణారావు, నూర్ ఖాన్, బంగారు, జ్ఞానేశ్వర్, సంపత్ రెడ్డి, సాంబయ్య, సంజీవ్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నమ్మినవారే నరహంతకులు




**స్వాన్ లేక్ అపార్ట్మెంట్ గృహిణి హత్యకేసు మిస్టరీ వీడింది**

**రాష్ట్రం దాటి రాంచీలో నిందితులను పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : నగరంలో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్పల్లి స్వాన్ లేక్ అపార్ట్మెంట్ గృహిణి హత్య కేసును సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. అత్యంత పాశవికంగా ఇంట్లోనే హత్యకు గురైన రేణుక అగర్వాల్ (50) ఉదంతంలో, ఆమె ఇంట్లో పనిచేస్తున్న నమ్మకద్రోహులైన పనివాళ్లే హంతకులని తేల్చారు. పక్కా ప్రణాళికతో హత్య, దోపిడీకి పాల్పడి రాష్ట్రం విడిచి పారిపోయిన ఇద్దరు ప్రధాన నిందితులతో పాటు, వారికి ఆశ్రయం కల్పించిన మరో వ్యక్తిని జార్ఖండ్లోని రాంచీలో చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.

**అసలేం జరిగిందంటే..**

సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో, రేణుక ఇంట్లో పనిచేస్తున్న హర్ష్ కుమార్ (20), అదే అపార్ట్మెంట్లో మరో ఇంట్లో పనిచేస్తున్న రోషన్ సింగ్ (22) ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. కొద్దిరోజులుగా రేణుక కుటుంబ సభ్యుల కదలికలను చాపకింద నీరులా గమనించారు. ఈ నెల 10న, ఆమె భర్త రాకేష్ కుమార్ అగర్వాల్, కుమారుడు వ్యాపార పనులపై బయటకు వెళ్లగానే తమ ప్లాన్ను అమలు చేశారు. ఒంటరిగా ఉన్న రేణుకపై దాడి చేసి, చేతులు, కాళ్లు కట్టేసి, అత్యంత కిరాతకంగా గొంతుకోసి హత్యచేశారు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలు, ఇంట్లోని నగదు, ఖరీదైన వాచీలను దోచుకుని నేరుగా తమ సొంత రాష్ట్రమైన జార్ఖండ్కు పారిపోయారు. అక్కడ రాంచీకి చెందిన రాజు వర్మ (19) వారికి ఆశ్రయం కల్పించాడు.

**సీసీటీవీ ఫుటేజీతో చిక్కిన దొంగలు**

భర్త రాకేష్ కుమార్ అగర్వాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కూకట్పల్లి పోలీసులు, దర్యాప్తును ముమ్మరం చేశారు. సైబరాబాద్ పోలీసులు రంగంలోకి దిగి సీసీఎస్, ఎస్వోటీ బృందాలతో కలిపి మొత్తం నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అపార్ట్మెంట్లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా హంతకులు హర్ష్, రోషన్ అని స్పష్టమైంది. సాంకేతిక ఆధారాలతో వారి కదలికలను గుర్తించి, బృందాలు రాంచీకి పయనమయ్యాయి. స్థానిక పోలీసుల సహకారంతో నిన్న అర్ధరాత్రి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. వారి వద్ద నుంచి 16 వాచీలు, 2 మొబైల్ ఫోన్లు, దోచుకున్న మరికొన్ని బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.నిందితుల్లో ఒకడైన రోషన్ సింగ్ రాంచీలోని పలు పోలీస్ స్టేషన్లలో గతంలోనే హత్యాయత్నం, దొంగతనం కేసులు నమోదై ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితులను ట్రాన్సిట్ వారెంట్పై హైదరాబాద్కు తరలిస్తున్నామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. నమ్మిన పనివాళ్లే యజమానురాలిని ఇంత కిరాతకంగా చంపడం స్థానికంగా తీవ్ర భయాందోళనలను రేకెత్తించింది.




## ప్రజారోగ్యానికి పెద్దపీట

**బాలాజీ నగర్లో లైన్స్ క్లబ్ ఉచిత వైద్య శిబిరం**

కేపీహెచ్బీ కాలనీ,మనం న్యూస్ : నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని కూకట్పల్లి మాజీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సికింద్రాబాద్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బాలాజీ నగర్ డివిజన్లోని చిత్తారమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్పొరేట్ ఆసుపత్రులలో వేలకు వేలు ఖర్చయ్యే క్యాన్సర్, గుండె, రక్త సంబంధిత పరీక్షలను ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పేదలకు అందించడం గొప్ప విషయమని నిర్వాహకులను కొనియాడారు. ఎంతోమంది నిరుపేదలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం చూస్తుంటే, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంత అవసరమో అర్థమవుతోందని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున, అన్ని రకాల వైద్య సేవలతో శిబిరాన్ని ఏర్పాటు చేసిన లైన్స్ క్లబ్ సభ్యుల సేవానిరతిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, లైన్స్ క్లబ్ సభ్యులు గంప నాగేశ్వరరావు, చంద్రశేఖర్, చంద్రమోహన్, రమేష్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నాయకులు జిల్లా గోపాల్, పంచశీల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్: తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ, ఆసుపత్రి ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.16,03,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా చితికిపోయిన తమకు ఈ సహాయం ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా చూడటమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు.

## అల్కాపురి అభ్యుదయానికి ఏటీఆర్డబ్ల్యూఏ ముందడుగు

**సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళిక**

మణికొండ,మనం న్యూస్ : అల్కాపూర్ టౌన్షిప్పు దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి అల్కాపూర్ టౌన్షిప్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏటీఆర్డబ్ల్యూఏ) కార్యవర్గం పక్కా కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. అక్రమ కట్టడాల ఉచ్చు, విచ్చలవిడి కుక్కల స్వైరవిహారం, దోమల దండయాత్ర, రహదారులపై మృత్యుకుపాలుగా మారిన గోతులు, నీటి సంరక్షణ వంటి కీలక అంశాలపై శనివారం ఎంజీ పార్కులో సమావేశమై సమగ్రంగా చర్చించింది. ఈ సమస్యల నిర్మూలనే లక్ష్యంగా ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది.కాలనీవాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న సమస్యలను మణికొండ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు దృష్టికి కమిటీ సభ్యులు తీసుకెళ్లారు. నివాసితుల ఆందోళనలను సావధానంగా విన్న ఆయన, లేవనెత్తిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని, తక్షణమే చర్యలు చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఏటీఆర్డబ్ల్యూఏ అధ్యక్షులు అర్వపల్లి వంశీ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ బాలగోని, ప్రవీణ్ తోట, ప్రధాన కార్యదర్శి శశిధర్ రెడ్డి ధూమబాల, సంయుక్త కార్యదర్శులు శేఖర్ ఆలేటి, శ్రీధర్ చకిలం, సంతోష్ తోట, కోశాధికారి శంకర్ దేవ్ వెలుగొండ, సహాయ కోశాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కార్యవర్గ సభ్యులు ఎస్.వి.ఎన్.ఎస్. శర్మ, వెంకటరామ్ చకిలం, మహేంద్ర చారి, శ్రీధర్ బాబు, పవన్ కుమార్ నాయుడు తమ విలువైన సూచనలు అందించారు.సమాజ సేవ కోసం తమ వ్యక్తిగత సమయాన్ని వెచ్చిస్తున్న కార్యవర్గ సభ్యులందరి అంకితభావాన్ని అధ్యక్షులు అర్వపల్లి వంశీ ప్రత్యేకంగా అభినందించారు. వారి నిస్వార్థ సేవ అల్కాపూర్ టౌన్షిప్ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కొనియాడారు.





## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

(మనం సెప్టెంబర్13/తలకొండపల్లి): ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన ఆవుల మల్లయ్య 3 రోజుల క్రితం మృతి చెందారు ఈ విషయం,తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు ఈ విషయాన్ని చంద్రదన గ్రామ స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి తక్షణమే 3000 వేల రూపాయలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు₹అలాగే ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్,మాజీ సర్పంచ్ గంజి శ్రీనివాసులు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొక్తాల జంగయ్య గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు నిదురం చెన్నయ్య,మాజీ అధ్యక్షులు నిదురం యాదయ్య,కటికల శేఖర్ యాదవ్,మల్లేష్ యాదవ్,వనం నరసింహ,నిదురం యాదయ్య,అజయ్,ఆవుల బాల కిష్టయ్య,నరేందర్,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# రైతులకు రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

**మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్**
**ఎద్దు ఏడ్చిన చోట రైతు ఏడ్చిన చోట ప్రభుత్వం బాగుపడదు**
**రైతు కంట్లోకి నీరు వస్తే ఆ ప్రభుత్వం నిలబడదు**
**ఇలాంటి అసమర్థ ప్రభుత్వం నేను ఎన్నడూ చూడలేదు**




ఘట్కేసర్ మనం న్యూస్ సెప్టెంబర్ 13: రైతులకు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం రైతు రుణమాఫీ విడుదల చేయాలని గత నాలుగు రోజులుగా మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఘట్కేసర్ రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో రైతులు చేస్తున్న దీక్షకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ రైతు కంట్లోకి నీరు వస్తే ఆ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడదని అన్నారు. ఇలాంటి అసమర్థ ప్రభుత్వం నేను ఎన్నడూ చూడలేదని తెలిపారు. నాలుగు రోజులుగా రైతులు ఎండనక వాననక దీక్షలు చేస్తున్న ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తెలిపారు. అధికారంలోకి రాక ముందుకు మేము అది చేస్తాం ఇది చేస్తాం అని అధికారం వచ్చిన తర్వాత ఇప్పుడు చప్పుడు చేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వమని చేతల్లో చూపించరని ఈ సందర్భంగా ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఉదయం నుండి సాయంత్రం వరక దీక్షలు చేస్తున్నారని తెలిపారు. ఎద్దు ఏడ్చిన చోట, రైతు ఏడ్చిన చోట ఎవరు కూడా బాగుపడరని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఇకనైనా ప్రభుత్వం మొండి వైఖరి విడిచి రైతులకు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, బసవరాజు, కొమ్మిడి శోభ దామోదర్ రెడ్డి, రామోజీ, సుజాత, భాను, నరేష్, పలు రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు....

## నైతికతను మరిచారు, రాజీనామా చేయండి

**ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సిందం శ్రీకాంత్ ఫైర్**



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : బీఆర్ఎస్ టిక్కెట్ గెలిచి, ఓటమి తర్వాత అధికార కాంగ్రెస్లోకి న ఎమ్మెల్యేలు పదవుల్లో కొనసాగడానికి నైతిక హక్కు కోల్పోయారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, న్యాయవాది సిందం శ్రీకాంత్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం కోసం ఆశపడి, తమకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆయన మండిపడ్డారు.ఒకప్పుడు సిగ్గు లేకుండా మీడియా ముందుకొచ్చి పార్టీ మారుతున్నామని ప్రకటించిన నేతలు, ఇప్పుడు బీఆర్ఎస్ ఫిర్యాదుతో అనర్హత వేటు పడుతుందనే భయంతో మాట మార్చడం సిగ్గుచేటని విమర్శించారు. తాము బీఆర్ఎస్లోనే ఉన్నామంటూ శాసనసభ స్పీకర్కు తప్పుడు ప్రమాణ పత్రాలు సమర్పించి ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆక్షేపించారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలు తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.'మీరు నిజంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే అయితే పార్టీ రజతోత్సవ సభకు ఎందుకు హాజరు కాలేదు? తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు జెండా ఎందుకు ఎగరవేయలేదు? తెలంగాణ భవన్లో జరిగే పార్టీ సమావేశాలకు ఎందుకు రావడం లేదు?' అని శ్రీకాంత్ సూటి ప్రశ్నలు సంధించారు. కాంగ్రెస్ ఫ్లెక్సీలలో మీ ఫోటోలు ఎందుకు దర్శనమిస్తున్నాయని నిలదీశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలకు ప్రజలపైన, ప్రజాస్వామ్యంపైన కొంచెం కూడా గౌరవం ఉంటే, తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన సవాల్ విసిరారు.

## నోటిఫికేషన్లు వెంటనే విడుదల చెయ్యాలి

**టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లాలగారి జంగయ్య**


ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 13 మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు లాలగారి జంగయ్య అన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. ఎన్నిక ల మేనిఫెస్టో లో 100 రోజుల్లో 6 గ్యారంటీ లు అమలు చేసి తిరుతామని చెప్పి నేటికీ

6 గ్యారంటీ లు ఎక్కడ పూర్తి స్థాయి లో ఎ ఒక్క గ్యారంటీ అమలు కాలేదని గుర్తు చేశారు. పైగా కాంగ్రెస్ ప్రభుత్వం హయం లో జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి ఇప్పడికి జాబ్ క్యాలెండర్ ఊసే లేదని అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేసే దమ్ము లేక కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారుల పై అక్రమ కేసులు బనహిస్తూ... బిఆర్ఎస్ నాయకుల పై విమర్శలు చేస్తూ కాలం గడుపుతుందని ఏద్దేవా చేశారు. జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి ఇప్పడికి అమలు చేయక పోవడం నిరుద్యోగులతో ఈ ప్రభుత్వం చలగాటం ఆడుతుందని అన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ అమలు చేయాలనీ కోరారు. లేని ఏడల నిరుద్యోగులు తిరగబడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నోటిఫికేషన్ లు వేయకుండ కాలయాపన చేస్తుందని అన్నారు.తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు నోటిఫికేషన్ లు ఏసీ ఎగ్జామ్స్ కూడ నిర్వహించడం జరిగగిందని గుర్తు చేశారు.

వీటికి నియమాక పత్రాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాము నోటిఫికేషన్ లు ఇచ్చినట్టు గా ప్రచారం చేసుకోవడం కాంగ్రెస్ పార్టీ పాలన కు నిదర్శనం అని అన్నారు.

ఇప్పడికైనా జాబ్ క్యాలెండర్ ప్రకారం వెంటనే నోటిఫికేషన్లు వేయాలని కోరారు. లేని ఏడల రానున్న కాలం లో నిరుద్యోగుల ఆగ్రహం చవి చూడాల్సి వస్తుందని అన్నారు .ఎన్నికల్లో మీరిచ్చిన అమిలు అమలు చేసేంత వరకు ప్రతిపక్షం గా ఆఖరి పార్టీ పోరాడుతుందని నోటిఫికేషన్ లు వేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ఇప్పడికైనా జాబ్ క్యాలెండర్ ను వెంటనే అమలు చెయ్యాలని అన్నారు.





## ప్రజా సమస్యలపై తక్షణ స్పందన

అమ్మవారి గుడికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బండి రమేష్

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్: బస్తీవాసుల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణమే స్పందించడమే నిజమైన నాయకత్వమని టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ఫతేనగర్ డివిజన్ పర్యటనలో భాగంగా శనివారం ఆయన దీన్ దయాల్ నగర్ కాలనీలో పర్యటించారు.గత కొన్ని నెలలుగా రోడ్డు, డ్రైనేజీ పైపులైన్ల పనులు పూర్తికాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆయన ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి సమస్యను విన్న వెంటనే బండి రమేష్, అక్కడి నుంచే జీహెచ్ఎంసీ ఈఈకి ఫోన్ చేసి మాట్లాడారు. ప్రజా ఇబ్బందులను వివరించి, పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు, మూడు రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేస్తామని అధికారి హామీ ఇచ్చారు.అనంతరం, గతంలో దీన్ దయాల్ నగర్లోని దుర్గామాత ఆలయ ప్రతిష్టాపన సందర్భంగా తాను ఇచ్చిన మాటను బండి రమేష్ నిలబెట్టుకున్నారు. ఆలయ నిర్మాణానికి రూ.50,000 విరాళం చెక్కును బస్తీ, ఆలయ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, సాయిల్ యాదవ్, హరి ప్రసాద్ నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పీఎంజే జ్యువెల్స్ బ్రైడల్ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్ ప్రారంభం

బంజారాహిల్స్,మనంన్యూస్:పీఎంజే జ్యువెల్స్ ప్రపంచంలోనే అతిపెద్ద బ్రైడల్,హాఫ్-సారీ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్ను సెప్టెంబర్ 13 నుంచి 15 వరకు హైదరాబాద్లోని తాజ్ కృష్ణలో నిర్వహిస్తోంది.1964లో స్థాపించబడిన ఈ సంస్థ ప్రదర్శనలో 20,000 కంటే ఎక్కువ డిజైన్లను ప్రవేశపెట్టింది.ఇందులో సంప్రదాయ పోల్కీ,టెంపుల్ జ్యువెల్లరీ,ఆధునిక డైమండ్,రత్నాల (జెమ్స్టోన్స్) ఆభరణాలతో పాటు జాదువా,కుందన్ సెట్లు ఉన్నాయి.పెళ్ళిళ్ళు,నిశ్చితార్థాలు,హాఫ్-సారీ వేడుకలు,ఇతర కుటుంబ కార్యక్రమాల కోసం రూపొందించిన ఈ ఆభరణాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి.ఈ ఎగ్జిబిషన్ను పీఎంజే జ్యువెల్స్ చైర్మన్ కుశాల్ కంకారియా,మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కంకారియా ప్రారంభించారు.ఈ ప్రదర్శన ద్వారా కస్టమర్లు వర్చువల్ కన్సల్టేషన్,పాత బంగారాన్ని మార్చుకోవడం,ఆభరణాలను రీడిజైనింగ్ చేయించుకోవడం వంటి సేవలను కూడా పొందవచ్చని వారు తెలిపారు.పీఎంజే జ్యువెల్స్ విశ్వసనీయమైన ఆభరణాల వ్యాపారిగా తమ స్థానాన్ని మరింత పదిలం చేసుకునే దిశగా ఈ కార్యక్రమం తోడ్పడుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.



# పనుల్లో నాణ్యతకు పెద్దపీట

**సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని పంచమి కాలనీలో సుమారు రూ.40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని అధికారులను, కాంట్రాక్టర్ను ఆదేశించారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడకుండా, రోడ్డు లెవలింగ్ను పక్కాగా చేపట్టాలని సూచించారు. కాలనీవాసుల చిరకాల వాంఛ అయిన ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో వారి కష్టాలు తీరనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గణేషన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్‌లో కాంగ్రెస్ ప్రజా గళం

**బండి రమేష్ పాదయాత్రకు సర్వం సిద్ధం**



కేపీహెచ్బీ కాలనీ ,మనం న్యూస్ : ప్రజా పాలనలో ప్రజలను మమేకం చేస్తూ, సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి గడపకూ చేరవేస్తున్న కాంగ్రెస్ పాలనను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఆ పార్టీ నేతలు జనంలోకి వస్తున్నారు. ఈ క్రమంలో, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాదయాత్రకు నడుం బిగించారు. ఈరోజు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్కుష్ నగర్ లో ఈ పాదయాత్ర జరగనుంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, ప్రభుత్వ పనితీరును వివరిస్తూ, వారిలో భరోసా నింపడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో బండి రమేష్ వెంట కూకట్పల్లి నియోజకవర్గం ఎ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ పాలుపంచుకోనున్నారు.ఈ పాదయాత్రను విజయవంతం చేసేందుకు కూకట్పల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ యువజన, మహిళా, కార్మిక, విద్యార్థి విభాగాల కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని యుగంధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఉన్న సంబంధాన్ని మరింత పటిష్టం చేస్తుందని ఆయన వ్యక్తం చేశారు.

# పెద్ద కుడి చెరువుకు మహర్దశ

**రూ.1.93 కోట్లతో సుందరీకరణ పనులకు శ్రీకారం**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : మియాపూర్ డివిజన్లోని మక్త మహబూబ్ పెట్ పెద్ద కుడి చెరువుకు కొత్త శోభ సంతరించుకోనుంది. దశాబ్దాలుగా మురుగునీటితో, గుర్రపుడెక్కతో నిండిపోయి స్థానికులకు నరకాన్ని చూపిస్తున్న ఈ చెరువు ప్రక్షాళనకు, అభివృద్ధికి శాశ్వత పరిష్కారం లభించింది. చెరువులోకి మురుగునీరు చేరకుండా నిర్మించ తలపెట్టిన రూ.1.93 కోట్ల అంచనా వ్యయంతో కూడిన మురుగునీటి మళ్లింపు కాలువ నిర్మాణ పనులకు శనివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, చెరువులోకి కలుషిత నీరు చేరడమే ప్రధాన సమస్య అని, ఈ మళ్లింపు కాలువ నిర్మాణంతో ఆ సమస్యకు శాశ్వత అడ్డుకట్ట పడుతుందని స్పష్టం చేశారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని గట్టిగా సూచించారు.గతంలో ఈ చెరువులోని గుర్రపుడెక్క కారణంగా దోమలు పెరిగిపోయి, స్థానికులు అనారోగ్యాల బారిన పడుతున్నారని పలుమార్లు తన దృష్టికి తీసుకువచ్చారని గాంధీ గుర్తుచేశారు. వారి విజ్ఞప్తి మేరకు తక్షణమే గుర్రపుడెక్కను తొలగించి శుభ్రం చేయించామని, ఇప్పుడు శాశ్వత పరిష్కారంతో చెరువుకు పూర్వవైభవం తీసుకువస్తున్నామని తెలిపారు.సుందరీకరణలో భాగంగా చెరువు కట్టను బలోపేతం చేయడం, చుట్టూ వాకింగ్ ట్రాక్, కబ్జాలకు గురికాకుండా పటిష్టమైన కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేయడం వంటి పనులు చేపడతామని వివరించారు. చెరువులో తామర పువ్వులను పెంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తామని, దీనిని ఒక సుందరవనంలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను కాలుష్యం, కబ్జాల బారి నుంచి కాపాడటమే తన ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, కాలనీల వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# నా చావుకు కారణం వాళ్లే..

**ఆఖరి మెసేజ్ పెట్టి వ్యక్తి అదృశ్యం**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : ఉద్యోగం కోసం చెన్నై వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన ఒక వ్యక్తి, 'నా చావుకు సింధు ఆసుపత్రి హెచ్ఆర్ మేనేజరే కారణం' అంటూ ఓ విలేకరికి చివరి మెసేజ్ పంపి అదృశ్యమవ్వడం కేపీహెచ్బీ కాలనీలో కలకలం రేపింది. భర్త ఆచూకీ కోసం భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషాదకర ఉదంతం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం.. కేపీహెచ్బీ ఫేజ్-2, ధర్మారెడ్డి కాలనీకి చెందిన దుస్సా సత్యనారాయణ (42), గతంలో మాదాపూర్లోని సింధు ఆసుపత్రిలో సెక్యూరిటీ ఇన్చార్జిగా పనిచేసేవాడు. అక్కడ పనిచేస్తున్న సమయంలో ఆసుపత్రి హెచ్ఆర్ మేనేజర్, మరికొందరు తనపై, మరో ముగ్గురిపై అక్రమంగా దొంగతనం కేసు పెట్టారని తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేశాక, వేరే చోట ఎక్కడ ప్రయత్నించినా సింధు ఆసుపత్రి యాజమాన్యం దొంగతనం కేసు గురించి చెప్పడంతో ఉద్యోగం దొరకలేదని కుమిలిపోయేవాడు.ఈ క్రమంలో, సెప్టెంబర్ 11న మధ్యాహ్నం 3 గంటలకు, చెన్నైలో ఉద్యోగ ఇంటర్వ్యూ ఉందని భార్య రమకు ఫోన్ చేసి చెప్పాడు. పిల్లలతో కలిసి ఇంట్లో నుంచి బయలుదేరి, వారిని పిస్తా హౌస్ వద్ద వదిలి మెట్రోలో వెళ్లిపోయాడు. అదే రోజు రాత్రి 8:30కు నార్కట్పల్లిలో ఉన్నానని, రాత్రి 11 గంటలకు విజయవాడ చేరతానని ఫోన్లో తెలిపాడు. 12వ తేదీ ఉదయం 8 గంటలకు చెన్నై చేరానని, ఇంటర్వ్యూకి వెళ్తున్నానని చివరిసారిగా భార్యతో మాట్లాడాడు. అప్పటి నుంచి అతని ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది.అయితే, శనివారం ఉదయం 6 గంటల సమయంలో, కేపీహెచ్బీలోని ఓ ప్రెస్ రిపోర్టర్కు సత్యనారాయణ ఫోన్ నుండి 'నేను చనిపోతున్నా. నా చావుకు సింధు ఆసుపత్రి హెచ్ఆర్ మేనేజర్, మరికొందరే కారణం. వాళ్లు నాపై దొంగతనం కేసు పెట్టి, ఉద్యోగావకాశాలు లేకుండా చేసి మానసికంగా వేధించారు' అని మెసేజ్ వచ్చింది. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన అతని భార్య రమ, తన భర్తను ఎలాగైనా కాపాడాలని పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, మహిళా ఎస్సై ఎం.శ్రీలత ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు.



# అజ్ఞానాన్ని తొలగించే దైవం గురువు

**ఎమ్మెల్యే వివేకానంద్**

**సీనియర్ విద్యావేత్తలకు ఘన సత్కారం**

కుత్బుల్లార్, మనం న్యూస్ : విద్యార్థుల్లో పేరుకుపోయిన అజ్ఞానమనే చీకటిని తొలగించి, వారిని విజ్ఞానమనే వెలుగు వైపు నడిపించే దైవ స్వరూపులే గురువులని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అభివర్ణించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ మండల రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కొంపల్లిలోని సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాలలో 'సీనియర్ కరస్పాండెంట్స్ అవార్డ్స్-2025' వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివేకానంద్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా సమాజంలో బాలికా విద్య ప్రాముఖ్యతను చాటిచెబుతూ చిన్నారులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు సభికులను ఆలోచింపజేశాయి, ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం వివేకానంద్ మాట్లాడుతూ, గురువులను పూజించడం, సత్కరించుకోవడం మన సంస్కృతిలో భాగమని, అది మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. విద్యాబోధనలో విశేష అనుభవం గడించిన పలువురు సీనియర్ కరస్పాండెంట్లను ఆయన స్వయంగా శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు ముఖ్యఅతిథి ఎమ్మెల్యే వివేకానంద్ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంఈవో రమేష్, ఖఖఖిఅ అధ్యక్షులు శివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, ప్రెసిడెంట్ మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్ పాల్గొన్నారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం: పీఏసీ చైర్మన్ గాంధీ

**ఎల్లమ్మబండలో నూతన ఫిట్నెస్ స్టూడియో ప్రారంభం**



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్: ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడిపే వ్యక్తి ఏదైనా సాధించగలడని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. నేటి ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, రోజులో కనీసం ఒక గంట వ్యాయామానికి కేటాయించాలని ఆయన పిలుపునిచ్చారు.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన 'బెల్ ఫిట్నెస్ స్టూడియో'ను శనివారం ఆయన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సీఐ నరసింహతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, వ్యాయామం కేవలం శారీరక దృఢత్వం కోసమే కాదని, సంపూర్ణ ఆరోగ్యానికి పునాది అని స్పష్టం చేశారు. విశాలమైన ప్రదేశంలో ఆధునిక, దిగుమతి చేసుకున్న పరికరాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ఫిట్నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ స్టూడియో స్థానిక యువతకు, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆకాంక్షించారు.ఫిట్నెస్ స్టూడియో యజమాని ఆఫీజ్ పటేల్ మాట్లాడుతూ, సుమారు 3000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక పరికరాలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ఫిట్నెస్ స్టూడియో సిబ్బంది పాల్గొన్నారు



# ఐమాక్స్ లైట్లును ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

(మనం సెప్టెంబర్13/తలకొండపల్లి): ప్రజా ప్రభుత్వంలో పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి₹ తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయ పల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి నిధులతో 150000-00 ఒకలక్ష యాభై వేల రూపాయలతో మాదయ పల్లి గ్రామపంచాయతీలో హైమాక్స్ లైట్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి₹ వెల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు ఎం ఏ అజీజ్ ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో డైరెక్టర్ తిరుమణి కృష్ణయ్య గౌడ్, గ్రామ నాయకులు బయ్యా యిస్తరి, చిల్కం చంద్రయ్య,ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,మదిగాట్ల యాదయ్య, ముదిగొండ పెంటయ్య,చిల్కం ఆంజనేయులు,భూషమోని చంద్రమౌళి,మదిగాట్ల నెహ్రూ బాబు, ముదిగొండ పరుశ రములు,తుడుం శేఖర్,చిల్కంరవికుమార్,చిల్కం మల్లేష్, కడ్తల రామస్వామి,తుడుం మైసయ్య, ముదిగొండ పరుశ రములు, తుడుం శ్రీరాములు,తుడుం సుల్తాన్, ముది గొండ జంగయ్య,ముదిగొండ లక్ష్మయ్య,తుడుం మైసయ్య, కడ్తల పర్వతాలు,తుడుం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**250 గజాల ప్లాట్, పింఛన్, గుర్తింపు కార్డు లను వెంటనే అమలుచేయాలి**

**యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్**



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 13 (మనం న్యూస్): తెలంగాణ ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి. వారికీ 250 గజాల ప్లాటు, పింఛను, ఉద్యమకారులకు గుర్తింపు కార్డు లను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్రంలోని 584 మండలాలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టియుఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపట్టారు. బస్సు యాత్ర భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డబ్బికర్ శ్రీనివాస్ , గారిగె విష్ణు వర్ధన్, జానకి రెడ్డి, శ్యామల రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదగిరి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపెల్లి వీరేష్ కుమార్, ఉద్యమకారులు బుట్టి మహేందర్, మాచర్ల శంకర్, జి వెంకటేష్, సిహెచ్. శంకర్, వి.రవి, కిషన్, జంగయ్య, యాదగిరి, శంకర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే బరిలో 16 మంది యువ కెరటాలు



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : చదువుతో పాటే క్రీడల్లోనూ రాణిస్తేనే సంపూర్ణ వికాసం సాధ్యమని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత సొంటి రెడ్డి పున్నారెడ్డి అన్నారు. స్థానిక బ్లూమ్స్ అకాడమీలో మాస్టర్ కృష్ణ ఆధ్వర్యంలో కఠోర శిక్షణ పొందిన 16 మంది విద్యార్థులు బెంగళూరులో జరగనున్న జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్కు ఎంపికయ్యారు.జాతీయ పోటీలకు పయనమవుతున్న ఈ యువ క్రీడాకారులను అభినందించేందుకు శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పున్నారెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేసి, వారిలో స్ఫూర్తిని నింపారు. జాతీయ ఛాంపియన్షిప్లో విజయ పతాకాన్ని ఎగురవేసి, అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఆ లక్ష్య సాధనలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల కళ్లలో జాతీయ పతకాలు సాధించాలన్న తపన, ఆత్మవిశ్వాసం ప్రస్ఫుటంగా కనిపించాయి.

# ఇష్టంలేని చదువు

**జేఎన్టీయూ విద్యార్థిని అదృశ్యం**



కేపీహెచ్బీ కాలనీ ,మనం న్యూస్ : కంప్యూటర్ సైన్స్ చదవాలన్న తన కల నెరవేరలేదన్న మనస్తాపంతో, ఓ బీటెక్ విద్యార్థిని కళాశాల నుంచి అదృశ్యమైన ఘటన జేఎన్టీయూ ప్రాంగణంలో చోటుచేసుకుంది. ఇష్టంలేని కోర్సులో చేరాల్సి వచ్చిందన్న బాధతో కూతురు కనిపించకుండా పోవడంతో ఆ తండ్రి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు.జగిత్యాల జిల్లా, రాకల్, పోచమ్మవాడకు చెందిన కైతి శంకర్ వ్యవసాయం చేసుకుంటూ కూతురు రాజశ్రీ (20)ని చదివిస్తున్నాడు. రాజశ్రీకి బీటెక్లో సీఎస్సీ గ్రూప్ తీసుకోవాలని బలమైన ఆకాంక్ష ఉండేది. అయితే, జేఎన్టీయూలో ఆ సీటు లభించకపోవడంతో, రెండు రోజుల క్రితం మెటలర్జికల్ కోర్సులో ప్రవేశం పొందింది. ఆ కోర్సుపై తన అయిష్టతను తండ్రితో చెప్పగా, 'వచ్చే ఏడాది కోర్సు మార్చుకోవచ్చులే అమ్మా' అని ఆయన సర్దిచెప్పారు. దానికి ఆమె కూడా అంగీకరించినట్టు కనిపించింది.నిన్న, అనగా సెప్టెంబర్ 12న, సాయంత్రం 4 గంటల వరకు రాజశ్రీ కళాశాల ప్రాంగణంలోనే ఉంది. ఆ తర్వాత, 'నాకు ఈ మెటలర్జీ కోర్సు ఇష్టం లేదు' అని స్నేహితులతో చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న తండ్రి శంకర్ హుటాహుటిన జేఎన్టీయూకు చేరుకున్నాడు. కూతురు తన మొబైల్ ఫోన్ను కూడా అక్కడే వదిలి వెళ్లినట్టు గమనించి తీవ్ర ఆందోళనకు గురయ్యాడు.కూతురి ఆచూకీ కోసం ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో, ఆయన పోలీసులను ఆశ్రయించాడు. తన కూతురిని ఎలాగైనా వెతికిపెట్టాలని వేడుకున్నాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు, ఎస్సై సయ్యద్ నజీర్ మియా ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# డిజైన్ పరిశ్రమలో ఉద్భవిస్తున్న ధోరణులకు ప్రత్యేక వేదిక

జూబ్లీహిల్స్,మనంన్యూస్:ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ దేశంలోని ఇంటీరియర్ డిజైనర్లకు అత్యున్నత సంస్థ మరియు డిజైన్ పరిశ్రమలో ఉద్భవిస్తున్న ధోరణుల గురించి ఆలోచనలను పంచుకునే ఉద్దేశ్యంతో ఒకే వేదికపై ఆర్కిటెక్టు,ఇంటీరియర్ డిజైనర్లు,ట్రేడ్ సభ్యులు మరియు విద్యావేత్తలను కలిగి ఉంటుంది.ఐఐఐడి, ఎచ్ఆర్ సి అనేది ఫెలోషిప్ ఈవెంట్లు,వర్క్షాప్లు,సెమినార్లు,ఫ్యాక్టరీ పర్యటనలు మరియు సాంకేతిక వర్క్షాప్లు,అవుట్-బౌండ్ ఈవెంట్లు మరియు వారసత్వ నడకల కోసం క్రమం తప్పకుండా సమావేశమయ్యే ప్రాక్టీసింగ్ నిపుణుల స్వచ్ఛంద సంస్థ.ప్రక్రియలను క్రమబద్ధీకరించడం,ఆలోచనలను పంచుకోవడం,సమాచారాన్ని వ్యాప్తి చేయడం మరియు డిజైన్ డొమైన్ యొక్క సరిహద్దులను ముందుకు తీసుకెళ్లడం అనే ఉద్దేశ్యంతో డిజైన్ వృత్తిలోని అన్ని వాటాదారులను ఒకే వేదికపైకి తీసుకురావడం గిల్ లక్ష్యం.1996లో ప్రారంభమైనప్పటి నుండి,800+ బలంతో హైదరాబాద్ రీజినల్ చాప్టర్ 34 అధ్యాయాల పాన్ ఇండియాలో మరింత డైనమిక్ మరియు శక్తివంతమైన ప్రాంతీయ చాప్టర్లలో ఒకటి.గత సంవత్సరంలో,చాప్టర్ అనేక మంది ప్రముఖ మరియు అవార్డు గెలుచుకున్న ఆర్కిటెక్టు మరియు ఇంటీరియర్ డిజైనర్లను హైదరాబాద్కు తీసుకువచ్చిందన్నారు.



# ఉద్యమాల ఊపిరి, బడుగుల గొంతుక



## ఆర్ కృష్ణయ్యకు జన్మదిన నీరాజనం

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే జీవిత ధ్యేయంగా, అర్ధ శతాబ్ద కాలంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఉద్యమ కెరటం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యానగర్ బీసీ భవన్ లోని ఆయన కార్యాలయంలో పలువురు బీసీ నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జీ బ్రహ్మేంద్ర రావు, రాష్ట్ర బీసీ నాయకుడు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, ఆర్ కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్ కృష్ణయ్య కేవలం ఒక వ్యక్తి కాదని, బీసీల ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. 'గత 50 ఏళ్లుగా బీసీల హక్కుల కోసం ఆయన చేయని పోరాటం లేదు. విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు, చదువుకునే వారికి సీట్లు, గురుకుల పాఠశాలల ఏర్పాటు కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది. ఉద్యమ స్ఫూర్తితో బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నేత కృష్ణయ్య' అని వారు అభివర్ణించారు. ఆయన పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు.

## జగద్గిరిగుట్ట కొత్త సీఐగా వెంకటేశం

### ఉత్తర్వులు జారీ చేసిన సీపీ అవినాశ్ మహంతి

### సీపీ ఆఫీస్కు ప్రస్తుత సీఐ నరసింహా

కుత్బుల్లాపూర్, మనం న్యూస్ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలు కీలక పోస్టుల్లో బదిలీలు చోటుచేసుకున్నాయి. ఇందులో భాగంగా, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్గా (సీఐ) ప్రస్తుతం కూకట్పల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్గా (డీఐ) పనిచేస్తున్న బి.వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కూకట్పల్లిలో సంచలనం సృష్టించిన సహస్ర, రేణు అగర్వాల్ హత్య కేసుల దర్యాప్తులో వెంకటేశం కీలకపాత్ర పోషించి, తనదైన శైలిలో కేసులను ఛేదించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఆయన ట్రాక్ రికార్డును పరిగణనలోకి తీసుకుని, అత్యంత కీలకమైన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ బాధ్యతలను అప్పగించినట్లు పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటివరకు జగద్గిరిగుట్ట సీఐగా సేవలందించిన నరసింహను సీపీ కార్యాలయంలోని ఐటీ సెల్ సీపీఓగా బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.




## కోట నీలిమకు ఈసీ నోటీసులు ఇవ్వడాన్ని ఖండించిన టీపీసీసీ అధ్యక్షుడు

ఖైరతాబాద్,మనంన్యూస్: సీనియర్ నాయకురాలు కోట నీలిమకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడాన్ని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.ఈ విషయమై నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యల తర్వాతే ఎన్నికల సంఘం కాంగ్రెస్ నాయకులకు నోటీసులు ఇవ్వడం వెనుక ఉన్న ఉద్దేశంపై అనుమానాలు వ్యక్తం చేశారు.2017లో కోట నీలిమ ఓటరు ఐడీ చిరునామా మార్పు కోసం ఫామ్-6 ద్వారా దరఖాస్తు చేసుకున్నారన్నారు.కానీ ఎనిమిదేళ్లుగా ఈ ప్రక్రియను పూర్తి చేయకుండా బీజేపీ నేతల ప్రసంగం తర్వాత నోటీసులు ఇవ్వడం ఎన్నికల సంఘం నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని ఆరోపించారు.ఈసీ నిర్లక్ష్యానికి కాంగ్రెస్ నాయకులను బాధ్యులను చేయడం సరికాదని ఆయన అన్నారు.కోట నీలిమ వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో నేరుగా పబ్లిష్ చేయడంపైనా ఆయన అభ్యంతరం తెలిపారు.నోటీసులను వ్యక్తిగతంగా,ఈమెయిల్ ద్వారా పంపాల్సింది పోయి,ఇలా బహిరంగంగా పోస్ట్ చేయడం ఎన్నికల సంఘం పారదర్శకతను ప్రశ్నిస్తోందని అభ్యంతరం వెలిబుచ్చారు.బీహార్ ఓటు చోరీ అంశాన్ని రాహుల్ గాంధీ బయటపెట్టినందుకే బీజేపీతో కుమ్మక్కై ఈసీ ఈ డ్రామా ఆడుతోందని అనుమానం వ్యక్తం చేశారు.ఈ విషయంలో న్యాయ పోరాటం చేస్తామని ప్రకటించారు.

## 12 ఎకరాలు స్వాధీనం

### -ప్రభుత్వ భూమిగా బోర్డులు ఏర్పాటు

శంషాబాద్, మనం న్యూస్: క్రమంగా ప్రభుత్వ భూములు కబ్జాదారుల చెర నుంచి వీడుతున్నాయి. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో రూ.500 కోట్ల విలువైన 12 ఎకరాల భూమిని శనివారం హైడ్రా ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకోవడం జరిగింది. శాతంరాయ్ ప్రాంతంలో సర్వే నెం:17లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమికి చుట్టూరా ఉన్న ప్రహరీ, లోపల ఉన్న షెడ్డులను కూల్చివేసి ప్రభుత్వ భూమిగా బోర్డులు ఏర్పాటు చేశారు.

సంబంధిత 12 ఎకరాల ప్రభుత్వ భూమిని 2011లో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డుకు కేటాయించింది. అయితే ఈ భూమి తమదంటూ స్థానికంగా నాయకుడుగా చెలామణి అవుతున్న ఓ వ్యక్తితో పాటు అనీష్ కన్స్ట్రక్షన్స్ అనే సంస్థ క్లెయిమ్ చేస్తోంది. ఈ మేరకు అక్కడ అనీష్ కన్స్ట్రక్షన్ సంస్థ బోర్డులు పెట్టింది. కబ్జాదారులు నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నించడంతో స్థానికులు హైడ్రాకు ఫోటోలను పంపించారు. రాళ్ళు రప్పలతో వ్యవసాయ వినియోగానికి అవకాశం లేని ఈ ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేస్తున్నామంటూ.. అసఫ్ జాహీ పాయిగా కుటుంబ వారసుల నుంచి కొన్నామంటూ కబ్జాదారులు చెబుతున్నారు. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులు కూడా ఇదే సమయంలో హైడ్రాకు ఫిర్యాదు చేశారు. స్థానికులతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. స్థానిక రెవెన్యూ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించింది.

### పాయిగా భూములు లేవు...

శంషాబాద్ పరిధిలో పాయిగా కుటుంబాలకు చెందిన భూములు లేవని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించారు. వేరే చోట ఉన్న ఆ భూముల రికార్డులను ఇక్కడ చూపించి కబ్జాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. అనీష్ కన్స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన శ్రీపాద దేశ్పాండే పలు భూముల వివాదాల్లో ఉన్నట్టు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. ఈ అంశాలన్నింటినీ పరిశీలించాక... శంషాబాద్ మండలం శాతంరాయ్లో ఉన్న 12 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్న తర్వాత.. ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఈ 12 ఎకరాలలో ఒక ఎకరం పరిధిలో ఉన్న కొన్ని నివాసాలు, ఒక దేవాలయం, మసీదును కాపాడుతూనే మిగతా భూమికి కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తున్నట్టు హైడ్రా బోర్డు పెట్టింది.

